
శ్రీ రాజా రంగయ్యప్పారావు & చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ (స్వ) కళాశాల

విజయవాడ-520 004

# విశ్వనాథ సాహిత్య సమాలోచనం



## SRR & CVR Government Degree College (A), Vijayawada

Proceedings of the Two day National Seminar on the Literature of

Jnanapeeth Awardee, Kavi Samrat, Padmabhushan Dr. Viswanatha Satyanarayana

held on 7-8 September, 2017

Organized by the Departments of Telugu, Hindi & Sanskrit

National Seminar Papers on **'The Literature of Kavi Samrat Viswanatha Satyanarayana'** named as ***Viswanātha Sāhitya Samālo:chanam***

*1st Edition: May, 2018*
Copyright @ Publisher

*Hon'ble Editor*
Dr. Velaga Joshi

*Editors*
Dr. Kanukollu Balakrishna
Dr. Velpula Mohanarao
Dr. Ivaturi Srinivasa Rao
Dr. Menda Devananda Kumar

**ISBN 978-93-5288-332-5**

Pages : xvi + 403

Copies : 500

Price : 600/-

*DTP & Cover Page Design*
P. Sobha Rani
Vijayawada, Cell: 9032773821

*Publisher*
SRR & CVR Govt. Degree (A) College,
Vijayawada, Krishna Dist., A.P.

*Printers*
**Rohit Printers**
Vijayawada
Cell: 9030866059

*For Copies*
Departments of Telugu, Hindi & Sanskrit
SRR & CVR Govt. Degree (A) College,
Vijayawada, Krishna Dist., A.P.

 ISBN 978-93-5288-3


29. శ్రీమద్రామాయణ కల్పవృక్షము - సీతాతత్త్వము - డాక్టర్ పేరాల స్వరాజ్యలక్ష్మి 94-97
30. శ్రీమద్రామాయణ కల్పవృక్షములో చిన్నకథలు - విశేషాంశాలు - పి. పద్మ 98-100
31. యుద్ధకాండ - విశ్వనాథవారి మండోదరి - శ్రీపాద లక్ష్మీసూర్యకాంతం 101-102
32. తెలుగుదనాల కల్పవృక్షం - బొడ్డు మహేందర్ 103-104
33. శ్రీమద్రామాయణ కల్పవృక్ష పీఠిక విశేషాలు - కె. జోసెఫ్ 105-107
34. శ్రీమద్రామాయణ కల్పవృక్షం - దశరథపాత్ర చిత్రణం - డాక్టర్ సి.హెచ్. పవన్ కుమార్ 108-109
35. శ్రీమద్రామాయణ కల్పవృక్షం - సీతపాత్ర చిత్రణం - కె. వీణావాణి 110-111
36. విశ్వనాథ రామాయణ కల్పవృక్షం - అవతారిక వైశిష్ట్యం - డాక్టర్ చింతనూరి కృష్ణమూర్తి 112-113
37. విశ్వనాథ శ్రీమద్రామాయణకల్పవృక్షము-అవతారిక విశేషాలు - డాక్టర్ కె.సురేష్ కుమార్, జి. లీలావతి 114-116
38. రామాయణ కల్పవృక్షం - అవతారికా విశేషాలు - డాక్టర్ పి. వి. లక్ష్మణరావు 117-121

**లఘుకావ్య సమాలోచనం**

39. రాశిపోసిన రాష్ట్రాభిమానం - ఆంధ్రప్రశస్తి - విశేషాలు - డాక్టర్ కోయి కోటేశ్వరరావు 122-126
40. భారతీయుల గృహస్థాశ్రమధర్మప్రతీక - గిరికుమారుని ప్రేమగీతాలు - డాక్టర్ కరిమిండ్ల లావణ్య 127-130
41. విశ్వనాథ సత్యనారాయణగారి ఆంధ్రప్రశస్తి - కావ్యానుశీలన - డాక్టర్ ఎం. విజయశ్రీ 131-132
42. విశ్వనాథ విశ్వేశ్వరశతకం - వైశిష్ట్యం - డాక్టర్ కె. లక్ష్మీనారాయణ 133-136
43. విశ్వనాథవారి పంచశతి - వ్యంగ్యవైభవవిధానం - డాక్టర్ భూపతిరాజు బంగారాజు 137-139
44. కవిసమ్రాట్టు శ్రీ విశ్వనాథ ఆంధ్రప్రశస్తి - ఒక పరిశీలన - డాక్టర్ యశోద పూర్ణచంద్రరావు 140-144
45. విశ్వనాథవారి ఆంధ్రప్రశస్తి - విశేషాలు - బి. వీరబాబు 145-147
46. విశ్వనాథ ఆంధ్రప్రశస్తి - ఆంధ్రాభిమానం - మల్లినేని నాగవెంకటప్రసాద్ 148-152
47. విశ్వనాథవారి చిన్నిమబ్బులు - జూపూడి మార్జియన 153-154

**నాటక సమాలోచనం**

48. విశ్వనాథ విషాదాంత నాటకాలలో పద్యరచనాప్రతిభ - డాక్టర్ గుమ్మా సాంబశివరావు 155-159
49. నమ్మకం, అపనమ్మకాల ఘర్షణ విశ్వనాథవారి త్రిశూలము - ఎన్. విజయలక్ష్మి 160-163
50. విశ్వనాథ విషాదాంతనాటకం అనార్కలి - డాక్టర్ పి. విజయకుమార్ 164-166
51. విశ్వనాథవారి వేనరాజు పాత్రపోషణ - డాక్టర్ చుక్కా యశోద 167-169
52. శ్రీ విశ్వనాథవారి అంతా నాటకం - సామాజిక చేతన - డాక్టర్ పైడిపాటి ఉమానాథశర్మ 170-173
53. విశ్వనాథ వ్యక్తిత్వం - విషాదాంత నాటకాలు - డాక్టర్ జి. స్వర్ణలత 174-176
54. విశ్వనాథవారి నాటికలు - పరామర్శ - డాక్టర్ కె. సుజాత 177-179
55. విశ్వనాథ వేనరాజు నాటకం - వైవిధ్యం - దాసరి రమేష్ 180-181
56. విశ్వనాథవారి విషాదాంత నాటకాలు - కె. జాస్మిన్ 182-183
57. విశ్వనాథవారి తెలుగు నాటకాలు - పల్లెర్ల నరసింహ 184-187
58. విశ్వనాథవారి నర్తనశాల - పాత్రచిత్రణ - రాజుకుమార్ 188-189

**గేయకావ్యసమాలోచనం**

59. విశ్వనాథ కిన్నెరసానిపాటల విశిష్టత - ఆచార్య గోగినేని యోగాప్రభావతీదేవి 190-193
60. కిన్నెరసాని పాటలు - విశ్వనాథ కవితా సౌందర్యం - డాక్టర్ యువి ఎస్ ఎస్ శాస్త్రి 194-197
61. కిన్నెరసాని పాటలు - డాక్టర్ గుంటుపల్లి గౌరి 198-201
62. కిన్నెరసానిపాటలు - వైవాహిక సంబంధాలు - డాక్టర్ బి. స్వరూప, డాక్టర్ జంపుల తిరుపతి 202-205
63. ఉద్విగ్న భావ అలివేణి - కిన్నెరసాని - వి వి శివరామకృష్ణమూర్తి 206-208
64. ఆంధ్రసాహిత్యంలో అపుర్వసృష్టి కిన్నెరసాని - శ్రీమతి జొన్నలగడ్డ శ్యామలాదేవి 209-212

 ISBN 978-93-528

# 37. విశ్వనాథ శ్రీమద్రామాయణ కల్పవృక్షము - అవతారిక విశేషాలు

డా॥ కె సురేశ్‌కుమార్
తెలుగు అధ్యాపకులు
టి.ఆర్.ఆర్. ప్రభుత్వడిగ్రీకళాశాల
కందుకూరు, ప్రకాశం.

జి. లీలావతి
హిందీ అధ్యాపకులు
కాకతీయ డిగ్రీ కళాశాల
హనుమకొండ.

"నన్నునెఱు(గరా ! యీ తెల్గునాట మీరు
విశ్వనాథ కులాంబోధి విధుని బహు వి
చిత్రచిత్ర ధ్వని బహు విచ్ఛిత్తి మన్మ
హాకృతి ప్రణేత సత్యనారాయణ కవి" – అని తనని గురించి తను పరిచయం చేసుకు

తెలుగు సాహితీలోకంలో పరిచయం అక్కర లేని పేరు, విశ్వనాథ సత్యనారాయణ.

తెలుగు సాహిత్యానికి తొలిసారి 'జ్ఞానపీఠ' పురస్కారం తెచ్చినవారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో 1933 ను 1975 వరకు సాగిన 'నవ్యసంప్రదాయధోరణి' కి నాయకునిగా నిలిచినవారు. సంప్రదాయవాదిగా ముద్రపడినవారు. కవిసమ్రాట్ కళాప్రపూర్ణ, పద్మభూషణ్, గౌరవ 'డాక్టరేట్ల్' ఎన్నో సన్మానాలు, చివరగా అత్యున్నతమైన 'జ్ఞానపీఠ' పురస్కారం పొందిన కావ్యాలు, శతకాలు, నవలలు, కథానికలు, గేయాలు, ఖండకావ్యాలు, వ్యాసాలు, విమర్శ గ్రంథాలు, పీఠికలు ఇలా బహుముఖా తెలుగు సాహితీక్షేత్రాన్ని పండించినవారు విశ్వనాథ సత్యనారాయణ.

1895 సెప్టెంబరు 10 వ తేదిన శోభనాద్రి, పార్వతమ్మ దంపతులకు కృష్ణాజిల్లా నందమూరు లో జన్మించా విస్తారమైన సాహితీ వ్యవసాయం చేసి 'దేశం పట్టనంత కవి' అనిపించుకున్నారు. విశ్వనాథ 'శ్రీమద్రామాయణ కల్పవృక్షం' క రచనలలో తనకు ఎంతో తృప్తినిచ్చిన రచనగా చెప్పుకున్నారు.

భారతీయ సాహిత్యంలో ఆదికావ్యంగా చెప్పే రామాయణాన్ని తెలుగు చేస్తూ

"దీపితా లాతము వొలె నామది విలంబన
మోర్వదు నిత్యవేగి నాచేతము శబ్దమేరుటకు(
జిన్నము నిల్వదు భావతీవ్రతన్" అని రామాయణ పీఠికలో పేర్కొంటారు. అలాగే

"అమరీ కైశిక పారిజాత కుసుమోహస్వాదు వీ బాలకాం
డము నీ భక్తు(డు శోభనాద్రి దగు సంతానంబు జన్మాద్యపా
యము తప్పించుత! యెన్ని పుట్టువుల పెట్టితిన్ శివా! యేమికా
మము? కోపంబదియేమి? యేమి యగు నీ మాత్సర్యమహో ప్రభూ!
ఇదిమెచ్చెదరో మెచ్చరొ
యిదియును జదివెదరు
చదువరేలా నాక
య్యది! నా యెద మీతోరా
చెద నద్దానికి ఫలంబు(జెందించు శివా!
హాళి( జరించు( గావ్య రచనాత్త
యశః కృత నాక సౌఖ్య వాం
ఛాలులితంపు టాత్మయె పొసంగదు
నాదెస( బొందుగాక ము
క్త్యాల ధరాధి నాయకు(డదంతయు

 ISBN 978-93-5288-332-5

నా తపమెల్ల( బండియు

ద్వేల జనూరు జావితత విచ్చెడినట్టు

లను గ్రహింపవే ! ..." అనే కోరికతో విశ్వనాథ రామాయణాన్ని రాయగా అది ఆధ్యాత్మిక తత్వానికి మహాభాష్యమే కాగలదు.

"కృతిచే సమాత్త మగు( గీరితి స్వర్గదమంతె

నే వరింపను స్వర్గం బతిరూక్ష చింతనాగ్ర స్థిత

తేజము శివుడు నున్న జెందెదు(గాతన్" అన్న కోరిక ఉత్తమజాతికవికి గాని రాదు. ఏమైనా రామాయణం విశ్వనాథను, పద్యకవిత్వాన్ని విమర్శించే వారికి కూడా ముఖ్యలక్ష్యమైంది.

**అవతారిక:**

దృశ్యకావ్యాల్లో పూర్వరంగం (నాంది, ప్రస్తావనలు) ఉన్నట్లు శ్రవ్యకావ్యాల్లో అవతారిక ఉంటుంది. అవతారిక ద్వారా కవి కావ్యం రాయడానికి గల కారణాలు పూర్వ సమకాలీన కవుల్ని స్తుతించడం తన గురించిన వివరాలని పొందుపరచడం కనిపిస్తుంది. రామాయణ కల్పవృక్షంలో 1 నుంచి 50 వరకున్న పద్యాలలో అవతారిక ఉంది. ఇందులో ఆలంకారిక మర్యాదలను పాటించారు. దాని ప్రకారం కావ్యం – 'ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశోవాపి తన్ముఖమ్' అని ఎదో ఒక దానితో కాని కొన్నిటితోకాని, అన్నిటితో కాని ప్రారంభం కావాలి. అవతారిక మంగళశ్లోకంతో మొదలవటం 'సర్వేజనా సుఖినోభవంతు' అని సర్వజనావళి శుభాలను కోరుకోవడం ఈ మంగళశ్లోక ముఖ్య లక్షణం. అలాగే మంగళశ్లోకం శ్రీకారంతో ప్రారంభించడం కూడా ఆలంకారిక మర్యాదే.

విశ్వనాథ కావ్యాన్ని శ్రీమంజూషిక భక్తరక్షణ ... అని శ్రీకారంతో కావ్యం మొదలు బెట్టి శివుని స్తుతించారు. మొదటి నాలుగు పద్యాలు శివుని స్తుతించేవే.

"పంచభూతములు దివాకరుండును ...." అనే సీసంలో శివుని అష్టమూర్తిగా కీర్తించారు. భూమి, నీరు, తేజం, వాయువు, ఆకాశం, సూర్యుడు, చంద్రుడు, యజ్ఞకర్త అనేవి శివుని ఎనిమిది రూపాలు.

కృతిస్వీకర్త గురించి – "అంకితమిత్తు జానకీదేవి మనోహరుండు రఘు దేవుని సాధుకథా ప్రపంచమున్" అంటూ పేర్కొన్నారు.

**రామాయణ రచన గురించి:** వాల్మీకి రామాయణం దేశంలోని వివిధ భాషల్లోకి ఎందరో తెచ్చుకున్నారు. తెలుగులో కూడా ఎన్నో రామాయణాలు వచ్చాయి. అందుకే విశ్వనాథ...

"మరల నిదేల రామాయణం బన్నచో

నీ ప్రపంచకమెల్ల నెల్లవేళ

తినుచున్న అన్నమే తినుచున్నదిన్నాళ్ళు

తన రుచి బ్రదుకులు తనవిగాన

చేసిన సంసారమే చేయుచున్నది

తనదైన అనుభూతి తనదిగాన

తలచిన రామునే తలచెద నేనును

నాభక్తి రచనలు నావిగాన

కవి ప్రతిభలోన నుండును గావ్యగతశ

తాంశముల యందు తొంబదియైన పాళ్ళు

ప్రాగ్వి పశ్చిన్మతంబున రసమువేయి

రెట్లు గొప్పది నవకథా దృతిని మించి"

 ISBN 978-93-5288

ఇలా రామాయణం వ్రాయడానికి భక్తి తనతండ్రి రామకథని రాయమనడం ఇహ పరాలను సాధించే రామాయ రాయాలనే ఆశ మనసులో సుడులు తిరగటం ఈ రచనకు ప్రేరణగా నిలిచినట్లు తెలుస్తోంది. కవి ప్రతిభని బట్టి, రచ నైపుణ్యాన్ని బట్టి కథ ఒకటే అయినా రచనలో వైవిధ్యం ఉంటుందంటారు.-

– అమరీకైశిక పారిజాత ..... అనే పద్యంలో

**తండ్రి గురించి:** విశ్వనాథ తన తండ్రి శోభనాద్రి వ్యక్తిత్వం, దాతృత్వం గురించి ఆయనపై తనకు గల గౌరవ ప్రేమని గురించి ... చరిత్రలో గొప్పదాతలుగా పేరొందిన శిబి, దధీచి, కర్ణుడు మొదలగు వారితో తన తండ్రిని పోలుస్తూ కాశీనుంచి శివలింగాన్ని తెచ్చి నందమూరులో శివాలయం స్థాపించినట్లు చెప్పారు. ఆకలితో, చినిగిన వస్త్రాలతో తమ ఇంటి వచ్చినవారు సంతృప్తితో వెళ్ళేవారని చెప్తారు. తన తండ్రి దానగుణం వలన వ్యవసాయ భూములన్నీ పోయాయంటారు. అ వంటి గొప్పతండ్రికి పరమ భక్తాగ్రగణ్యుడైన పుత్రుడనేను' అని సగర్వంగా చెప్పుకుంటారు.

**గురువుల గురించి:** తన గురువు చెళ్ళపిళ్ళవేంకట శాస్త్రి గురించి తన యెదయెల్ల మెత్తన, కృతప్రతి పద్య అంతకంటె మెత్తన' అంటూ 'శిష్యవాత్సల్యంబు చెలువు దీర్చిన మూర్తి అంటారు. నిర్భీకులని, సత్యసంగతుడనీ, శిష్యులకె అమృతం, శత్రువులపై పిడుగులు కురిపిస్తారని గురువు గొప్పతనం చెబుతూనే "అలనన్నయకులేదు .... అనే పద్యంలో వంటి శిష్యుడు దొరకడం కూడా ఆయనకు గౌరవమంటారు.

**సోదరుల గురించి:** విశ్వనాథకి ఇద్దరు సోదరులు వెంకటేశ్వర్లు, రామమూర్తి శ్రీ రాముని తమ్ముళ్ళు లాగా, ధర్మరాజు జవదాటని సోదరుల్లాగా తన తమ్ముళ్ళు తనకు అట్లాగే ఉంటారు. తనకి లేఖకుడు తనకవితలో బాగోగులు చూసేది వెంకటేశ్వర్లు అంటారు.రామమూర్తి గురించి – "చిత్తమ్మున నేను వానికొక దైవముగా కనిపింతు నెంతయున్" అని చెప్పుకొచ్చారు.

**కొడాలి గురించి:** కొడాలితో కలసి జంటకవిత్వం చెప్పేవారు. వారి అకాల మరణం తనని తీవ్ర మన:స్తాపానికి గురిచేసిందంటారు. తమ కవిత్వం పోతన కవిత్వంలా 'కలకండ అచ్చులను పోసినట్లు' ఉంటుందన్నారు.

**పూర్వకవుల స్తుతి:** ప్రాచీన కవులలైన నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుడు ఇంకా అనేకమంది కవులను గురించి పేర్కొన్నారు. ఆయాకవుల ప్రత్యేకతల్నిచక్కగా వర్ణించారు. 'ఋషివంటి నన్నయ్య రెండవవాల్మీకి' అన్నారు. తిక్కన 'శిల్పపు తెనుగుతోట' అని ఎఱ్ఱనని 'సర్వమార్గేచ్ఛావిధాతృండు' అని పోతన 'తెలుగుల పుణ్యపేటి' శ్రీనాథుడు 'రసప్రసిద్ధధారాధుని శ్రీకృష్ణదేవరాయలు 'అనన్యకృత ప్రబంధ' పెద్దన గురించి 'పెద్దన్న వడపోత పెట్టి నిక్షురసంబు' తెనాలి రామకృష్ణుని గురించి సురారామగజం అని, నాచన సోమన గురించి 'ఒక్కడు నాచన సోమన' అనీ అందరినీ గురుస్థానంలో కూర్చోబెట్టి నమస్కరించాడు.

అలాగే సంస్కృత రామ కథాకారులైన భాసుడు, కాళిదాసు, భవభూతి, దిఙ్నాగుడు, మురారి మొ॥ వారిని స్మరించారు. "అచ్చమయిన యమృత మమరులు త్రావినారోయి" అని పలికి వాల్మీకి ఋణం తీర్చుకునేందుకు తాను రామాయణ రచనకు పూనుకున్నానని చెప్పుకున్నారు.

**సరస్వతి స్తుతి:** " కఠిన స్తనోపం .... అనే పద్యంలో శారదాదేవిని వర్ణించారు. శారదా మూర్తి నాయె గజూలు గాక అని వేడుకున్నారు.

**కావ్యశ్రోతలు గురించి:** ముద్రణకి సహకరించిన వాసిరెడ్డి రాజారాయ గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాదు దాన గుణాన్ని కొనియాడి స్వర్గఫల ప్రాప్తి వారి వంశానికి చెందుతుందని పలికి వారిని కావ్యశ్రోతగాచేశారు. అలాగే తన చిన్ననాటి స్నేహితులైన కొడాలి, కొల్లిపర సూరయ్య చౌదరి, గొట్టిపాటి బ్రహ్మయ్య, నాయని సుబ్బారావు తదితరులని కావ్యశ్రోతలుగా చేశారు. విమలానంద భారతీస్వామి శృంగేరివిరూపాక్ష పీఠాధిపతులు, జగద్గురు కళ్యాణానంద భారతీమంతాచార్యులు మొ॥వారందరినీ చేర్చారు.

ఈ విధంగా విశ్వనాథ రామాయణ కల్పవృక్షం అవతారికలో పలు విశేషాలు కనిపిస్తాయి. విశ్వనాథ కవిత మెరుపునకు శిఖరాయమానము శ్రీమద్రామాయణకల్పవృక్షము-దివాకర్లవెంకటావధాని.

**ఉపయుక్తగ్రంథ సూచి:** విశ్వనాథ: శ్రీమద్రామాయణ కల్పవృక్షము